teluguislam.net



# 31. ఇస్రా - మేరాజ్

**"తన దాసుణ్ణి రాత్రికి రాత్రే మస్జిదె హరామ్ నుండి మస్జిదె అక్సా వరకు తీసుకుపోయిన అల్లాహ్ పరిశుద్ధుడు. దాని పరిసరాలను మేము శుభవంతం చేశాము. ఎందుకంటే మేమతనికి మా (శక్తిసామర్థ్యాలకు సంబంధించిన) కొన్ని సూచనలను చూపదలిచాము. నిశ్చయంగా అల్లాహ్ మాత్రమే బాగా వినేవాడు, చూసేవాడు."** ***(అల్ ఇస్రా : 01)***

**సోదర సోదరీమణులారా..!**

ఈ వాక్యంలో దైవప్రవక్త (స) జీవితంలోని ఒక మహోన్నత సంఘటనను గురించి అల్లాహ్ ప్రస్తావించాడు. దీనిని మేరాజ్ (గగన ప్రయాణం) అని అంటారు. దైవప్రవక్త (స) మస్జిదె హరాం (మక్కా) నుండి చాలా దూరాన ఉన్న మస్జిదె అక్సా (జెరూసలేం) వరకు చేసిన ప్రయాణాన్ని "ఇస్రా" అంటారు మస్జిదె అక్సా నుండి నుండి దివికి వెళ్ళటం, పరలోకంలో విహరించటం, స్వర్గం – నరకంను చూడటాన్ని 'మేరాజ్' అంటారు. ఏ ప్రవక్తకూ ప్రసాదించబడని అద్భుత మహిమ దైవప్రవక్త (స) కు మాత్రమే ప్రసాదించబడింది. తన ప్రియప్రవక్త (స) ను అల్లాహ్ ఆకాశం పైకి పిలుపించుకుని, అక్కడే అనేక అనుగ్రహాలతో సత్కరించాడు.

మేరాజ్ శరీరంతో సహా మెలకువ ఉన్న స్థితిలోనే జరిగింది. ఆకాశ ప్రయాణం కోసం అల్లాహ్ బుర్రాఖ్ వాహనాన్ని పంపాడు. దానిపై ప్రయాణించి ప్రవక్త (స) మక్కా నుండి బైతుల్ మఖ్దిస్ చేరారు. అక్కడ ఆయన (స) ప్రవక్తలందరికి నమాజ్‌కు నాయకత్వం వహించారు. ఆ తరువాత ఆకాశ ప్రయాణం ప్రారంభమైంది. మేరాజ్ కు సంబంధించిన హదీసులు చాలా ఉన్నాయి.

సూరె నజ్మ్‌లో అల్లాహ్ ఇలా తెలియజేశాడు:

**క్రింద పడేటప్పటి నక్షత్రం సాక్షిగా! మీ సహచరుడు (అయిన ముహమ్మద్– స) దారి తప్పనూ లేదు, పెడదారి పట్టనూ లేదు. అతను తన మనోవాంఛల ప్రకారం మాట్లాడటమూ లేదు.అది (అతను**

**మాట్లాడేదంతా) అతని వద్దకు పంపబడే దైవవాణి (వహీ) తప్ప మరేమీ కాదు. అసాధారణ శక్తిగల దైవదూత (జిబ్రయీల్) అతనికి (ఖుర్ఆన్) నేర్పాడు.అతడు గొప్ప శక్తిసంపన్నుడు. మరి అతను తిన్నగా నిలబడ్డాడు. అతడు ఎత్తయిన ఆకాశపుటంచులపై ఉన్నాడు. మరి అతను సమీపించ సాగాడు.... అలా అలా వాలుతూ వచ్చాడు. చివరికి అతను రెండు ధనస్సులంత దూరాన లేక అంత కన్నా తక్కువ దూరాన ఉండిపోయాడు. తరువాత అతడు దైవదాసునికి అందజేయవలసిన సందేశాన్ని అంద జేశాడు. *(అన్ నజ్మ్ 53:1-10)***

**ప్రియసోదరులారా..!**

సూరె నజ్మ్ మొదటి రుకూ వాక్యాలలో మేరాజ్ విషయాలను అల్లాహ్ తెలియ జేశాడు. వాటిని అర్థం చేసుకోవటం చాలా ముఖ్యం. అందుకే బుఖారీ లోని ఒక సుదీర్ఘ హదీసును వినిపించబోతున్నాను. ఆయన ఆత్మ మాత్రమే మేరాజ్ చేసింది. కాని ఆయన శరీరం ఇక్కడే ఉంది అని కొందరి అభిప్రాయం. కాని ఇది సరైన అభిప్రాయం కాదు. ఆయన (స) దేహం, ఆత్మ రెండింటితో గగనవిహారం చేశారు. ఇది ఖుర్ఆన్ హదీసుల ద్వారా నిరూపితమైనది.

మాలిక్ బిన్ సాసా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా ప్రవచించారు: "నేను ఒకసారి నిద్ర మెలుకువ మధ్య స్థితిలో ఉన్నాను. పిదప ఆయన ఇద్దరి మధ్య పడుకొని మూడవ వ్యక్తి గురించి ప్రస్తావించారు. నా వద్దకు ఓ బంగారు పళ్ళెం తేబడింది. అది వివేకంతో, విశ్వాసంతో నిండి ఉన్నది. తరువాత నా రొమ్ము ఉదర భాగం వరకు చీల్చి జమ్‌జమ్ నీటితో శుభ్రపరచి వివేకం విశ్వాసంతో నింపబడింది. ఆ తరువాత తెల్లని కంచరగాడిద కంటె చిన్నది, గాడిద కన్నా పెద్దదిగా గల బుర్రాక్ వాహనం తీసుకురాబడింది. దానిపై పయనించి నేను జిబ్రయీల్‌తో ఆకాశం చేరాము. మొదటి ఆకాశం చేరినపుడు ఎవరు?' అని ప్రశ్నించటం జరిగింది. 'జిబ్రయీల్' అని సమాధానమిచ్చారు. 'మీతోపాటు ఎవరున్నారు?' 'నాతో ముహమ్మద్ (స) ఉన్నారు అని చెప్పారు. ఈయన్ని తీసుకురావటానికి నిన్ను పంపడం జరిగిందా?" అని ప్రశ్నించటం జరిగింది. అవును అన్నారాయన. విశాలప్రాంతానికి వచ్చి వారికి శుభాకాంక్షలు! అని స్వాగతం పలికారు మొదటి ఆకాశదూతలు. మేము ఆదం (అస) సమక్షంలో హాజరయ్యాము. సలాం చేశాము. "విచ్చేయుము

teluguislam.net



నా కుమారుడా! శుభప్రవక్తా!" అని వారు స్వాగతించారు. ఆ తరువాత మేము రెండవ ఆకాశం చేరాము అక్కడా అలాగే ప్రశ్నించారు. జిబ్రయీల్ మొదటిలాగే సమాధాన మిచ్చారు.

అక్కడ మొదటి లాగే ఈసా మరియు యహ్యాతో కలిశాం. వారు తమ సోదరుడు, ప్రవక్త అయిన నాకు స్వాగతం పలికారు. ఆ తరువాత 3వ ఆకాశం చేరాము. అక్కడ కూడా మొదటిలాగే మీరెవరు మీ వెంట ఉన్న వారు ఎవరని జిబ్రయీల్‌ను ప్రశ్నించటం జరిగింది. నేను జిబ్రయీల్ అని సమాధానం ఇచ్చాను. మీతో ఎవరున్నారు? అని అడగటం జరిగింది. దానికి సమాధానంగా జిబ్రయీల్ నాతో ముహమ్మద్ (స) ఉన్నారని చెప్పారు. మీరు ఆయన్ని తీసుకురాటం కోసం పంపబడ్డారా? అని అడిగితే అవును అని జిబ్రయీల్ అన్నారు. అక్కడ యూసుఫ్ (అ)ను కలిశాం. సలాము చేశాము. వారుకూడా స్వాగతించారు. నాల్గవ ఆకాశం చేరుకున్నాము. అక్కడ అవే ప్రశ్న జవాబుల తరువాత అక్కడ మేము ఇద్రీస్ (అలై) ను కలిశాము, సలాం చేశాము. వారు స్వాగతించారు. మళ్ళీ 5వ ఆకాశం చేరాం. అక్కడా అలాగే జరిగింది. అక్కడ మేము హారూన్ (అలై)ను కలిశాం, సలాం చేశాము. ఆయన విశాల ప్రాంతానికి విచ్చేసిన సోదరుడు, ప్రవక్తకు సుస్వాగతం అని అన్నారు. అక్కడి నుండి 6వ ఆకాశం చేరాము. అక్కడ కూడా ఇలానే ప్రశ్నించబడింది మీరెవరూ? నేను జిబ్రయీల్‌ను మీవెంటఎవరున్నారు? నా వెంట ముహమ్మద్ (స) ఉన్నారు. ఆయన్ని తీసుకురావాటానికి మీరు పంపబడ్డారా? అవును అయితే విశాల ప్రాంతాలకు విచ్చేసేవారికి సుస్వాగతం, శుభాకాంక్షలు అక్కడు మేము మూసా (అలై) ను కలిశాం, సలాం చేసాము సోదరుడు, ప్రవక్త (స)ను స్వాగతం అన్నారు. మేము కాస్త ముందుకు వెళ్ళాము అంతే ఆయన ఏడ్వసాగారు? ఎవరు అడగ్గా? నా తరువాత పంపబడిన ఈ నవయువకుడైన (ప్రవక్త ఉమ్మత్‌లోని వారు నా ఉమ్మత్ వారి కంటే అధికంగా స్వర్గంలో ప్రవేశిస్తారని చెప్పారు. మేము 7వ ఆకాశం చేరుకున్నాం. అక్కడ కూడా ప్రశ్నలు జరిగాయి. మీరెవరు? జిబ్రయీల్‌ను మీ వెంట ఎవరున్నారు? నా వెంట ఎవరున్నారు? నా వెంట ముహమ్మద్(స)ఉన్నారా. అవును తీసుకురావటం కోసం మీరు పంపబడ్డారా అవును అయితే విశాలకాశాలకు విచ్చేసినవారికి శుభకాంక్షలు సుస్వాగతం అక్కడ మేము ఇబ్రాహీమ్ (అలై)ను కలిశాం, సలాం చేశాము. నా కుమారా మంచి విశాల ప్రాంతానికి వచ్చావు అన్నారు. ఆ

తరువాత నాకు బైతుల్‌మామూర్ చూపించటం జరిగింది. దానిగురించి నేను జిబ్రయీల్‌ను అడగాను. అది బైతుల్‌మామూర్ చోటు, దానిలో ప్రతి రోజు 70 వేల మంది దైవదూతలు నమాజ్ పాటిస్తారు. ఒకసారి నమాజ్ పాటించిన దైవదూత వంతు మళ్ళీ ప్రళయం వరకు రాదు" అని ఆయన వివరించారు.

ఆ తరువాత సిద్రతుల్ ముంతహా చూపించబడింది. హిజర్ ప్రదేశం కుండల మాదిరిగా ఆ చెట్ల ఫలాలున్నాయి. ఏనుగు చేవుల్లా వాటి ఆకులున్నాయి. దాని వేళ్ళనుండి నాలుగు సెలయేళ్ళు ప్రవహిస్తాయి. రెండు బయటికి అగుపిస్తాయి. రెండు భూగర్భంలో ప్రవహిస్తాయి. వాటి గురించి జిబ్రయీల్‌ను ప్రశ్నించాను. జిబ్రయీల్ ఈ విధంగా తెలియజేశారు. బయటకు అగుపించే నదులు నైలు, యూఫ్రెట్స్. ఆ తరువాత ప్రవక్త (స) వారు సిద్రతుల్ ముంతహాను దాటి ముందు కెళ్ళారు. అక్కడ అల్లాహ్ సంభాషించారు. అక్కడ 5 పూటల నమాజు విధిగా చేయబడింది. ఈ విధంగా మేరాజ్ యాత్ర జరిగింది. కానీ మేరాజ్ సంఘటన జరిగిన తేదీ యొక్క వాస్తవికత ఎవరికీ తెలియదు. కానీ ఒక మాట వాస్తవం. హిజ్రత్ ముందే శారీరకంగా మేరాజ్ యాత్ర జరిగింది. అల్లాహ్ యొక్క అనుగ్రహాలను కృతజ్ఞతలు తెలుపుతూ జీవితం గడిపే భాగ్యాన్ని ప్రసాదించుగాక!

**మహాశయులారా..!**

మేరాజ్ ప్రయాణం కాబా గృహ ప్రాంగణంలోని హతీం నుండి ప్రారంభమైంది ఆ ప్రాంతంలోనే ఆయన (స) అమీరె హమ్జా (రజి) జాఫర్‌ల మధ్య పడుకుని ఉన్నారు అక్కడ నుండే బుర్రాఖ్ ద్వారా ప్రయాణం మొదలయ్యింది. ఆయన (స) దేహాత్మలతో మేరాజ్ చేయటం సత్యం. దీన్ని కాదన్నవాడు మార్గభ్రష్టుడు.

సత్యాన్ని రుజువు చేయటానికి తన ప్రియ ప్రవక్తను ఆకాశ ప్రయాణం గావించాడు అల్లాహ్. అంతరిక్ష ప్రయాణం నేటితో ప్రారంభమైంది కాదు. అల్లాహ్ 1400 సంవత్సరాల పూర్వమే తన దాసుని ద్వారా చేసి చూపాడు. ఈ అద్భుత మహత్తర కార్యం అంతిమ ప్రవక్త (స) మాత్రమే అల్లాహ్ శక్తి వలన చేసిచూపారు. దేహంతో సహా ఆకాశవిహారం చేయటాన్ని నమ్మనివారు అల్లాహ్ తలచుకుంటే దాసుని ద్వారా తన శక్తి సామర్థ్యాలతో ఏదైన చేయగలడని మరవకూడదు. చూడ్డానికి అసాధ్యంగా ఉన్నా ఆ కార్యాలన్ని అల్లాహ్ శక్తి ముందు దిగదిడుపే కదా! దేహంతో

teluguislam.net



సహా వెళ్ళారని తెలుపుటకే అల్లాహ్ అని 'అస్రా' అనే పదాన్ని ఉపయోగించాడు. అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

> **తన దాసుణ్ణి రాత్రికి రాత్రే మస్జిదె హరామ్ నుండి మస్జిదె అక్సా వరకు తీసుకుపోయిన అల్లాహ్ పరిశుద్ధుడు. దాని పరిసరాలను మేము శుభ వంతం చేశాము. ఎందుకంటే మేమతనికి మా (శక్తి సామర్థ్యాలకు సంబంధించిన) కొన్ని సూచనలను చూపదలిచాము. నిశ్చయంగా అల్లాహ్ మాత్రమే బాగా వినేవాడు, చూసేవాడు.** ***(బనీ ఇస్రాయీల్ 17 : 1)***